సాక్షి పల్నాడు

ఆదివారం ౹ 28 ౹ సెప్టెంబర్ ౹ 2025



పులిచింతల సమాచారం

అచ్చంపేట : పులిచింతల ప్రాజెక్టుకు ఎగువ నుంచి 3,65,826 క్యూసెక్కులు వచ్చి చేరుతుండగా.. దిగువకు 4,24,176 క్యూసెక్కులు వదులుతున్నారు.



మల్లేశ్వరుని సేవలో మంత్రి

పెదకాకాని: రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శనివారం పెదకాకానిలోని శివాలయానికి విచ్చేశారు. భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.



జ్యోతికి ఉద్యోగ కల్పన

గుంటూరు వెస్ట్ : అంధత్వంతో బాధపడుతున్న జ్యోతి అనే మహిళకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగం కల్పిస్తూ జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా నియామక పత్రం అందించారు.

న్యూస్‌రీల్

అమరావతిలో ఉత్సాహంగా టూరిజం వాక్



అమరావతి: ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ధ్యానబుద్ధ ప్రాంగణంలో శనివారం పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు టూరిజం వాక్, స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. జిల్లా టూరిజం అధికారి నాయుడమ్మ, ఎంపీడీవో పార్వతి ,మండల తహసీల్దార్ డానియల్, ఎంఈవోలు ప్రసాద్ , శివబాబు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొని పర్యాటకులకు పర్యాటక ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచడం ,పర్యాటక అభివృద్ధి ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించడం జరిగింది. ధ్యాన బుద్ధ ఆవరణలో మొక్కలు నాటి ప్రతిజ్ఞ చేశారు, ఈ సందర్భంగా జిల్లా పర్యాటక శాఖాధికారి నాయుడమ్మ మాట్లాడుతూ పర్యావరణాన్ని ప్రతి ఒక్కరూ పరిరక్షించాలని, ప్రతి ఒక్కరూ పర్యావరణ సంరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. పర్యాటక శాఖ యూనిట్ మేనేజర్ మణి కుమార్,టూరిజం సిబ్బంది మస్తాన్ వలి, ఆనంద్, వివిధ మండల శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

గుంటూరు జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా



గుంటూరు వెస్ట్ : అనారోగ్య బారిన పడిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని, అధైర్యపడ వద్దని గుంటూరు జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా తెలిపారు. శనివారం స్థానిక పాత గుంటూరు యాదవ బజార్ లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. విజయలక్ష్మితో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మంచి వైద్య సేవలు అందించాలని వైద్యులను సూచించారు. వర్షాకాలంలో వ్యాధుల ప్రబలే అవకాశాలు ఉన్నాయని, ప్రజలందరూ వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు.

నేడు విద్యుత్ బిల్లుల కౌంటర్లు పనిచేస్తాయి

ఏపీ సీపీడీసీఎల్ పర్యవేక్షక ఇంజినీర్ రమేష్

కొరిటిపాడు(గుంటూరు): నెలాఖరు నేపథ్యంలో గుంటూరు సర్కిల్ పరిధిలోని విద్యుత్ బిల్లులు చెల్లించేలా ఆదివారం సెలవు రోజు అయినా కౌంటర్లు పనిచేస్తాయని ఏపీ సీపీడీసీఎల్ గుంటూరు సర్కిల్ పర్యవేక్షక ఇంజినీర్ చల్లా రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు సర్కిల్ పరిధిలోని అన్ని విద్యుత్ రెవెన్యూ కార్యాలయాలు అందుబాటులో ఉంటాయన్నారు. అంతేకాకుండా ఇంటి నుంచే నేరుగా విద్యుత్ బిల్లులు చెల్లించేలా మొబైల్‌లో ఏపీ సీపీడీసీఎల్ కస్టమర్ యాప్, ఫోన్ పే, గూగుల్ పే నుంచి కూడా బిల్లులు చెల్లించవచ్చని ఆయన తెలియజేశారు.

జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారిణికి అవార్డు



గుంటూరు రూరల్: ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం సంస్థలో భాగమైన గుంటూరు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె. రాజకుమారికి ప్రకృతి వ్యవసాయ రాష్ట్రస్థాయి విస్తరణ అధికారిగా అవార్డు లభించింది. ఏరువాక ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కిసాన్ మహోత్సవం–2025లో ఎంఎల్‌సీ సోమువీర్రాజు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ హరిబాబుల చేతుల మీదుగా ప్రకృతి వ్యవసాయ రాష్ట్రస్థాయి విస్తరణ అధికారిగా అవార్డును ఆమె వడ్డేశ్వరంలోని కేఎల్ యూనివర్శిటీలో జరిగిన కార్యక్రమంలో అందుకున్నారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని గ్రామీణ స్థాయిలో విస్తరించడానికి, రైతులలో అవగాహన పెంచడానికి, ఎన్నో అవగాహన కార్యక్రమాలను సమర్థంగా అమలు చేయడానికి చేసిన కృషిని గుర్తిస్తూ ఆమెకు ఈ అవార్డు ప్రదానం చేశారు. ఏరువాక ఫౌండర్ రాఘవరావు, శాస్త్రవేత్త కవిత, రైతులు పాల్గొన్నారు.

కరుణించవమ్మా...



కాత్యాయని అలంకరణలో బోయపాలెం పార్వతీదేవి



కారెంపూడిలో ధనలక్ష్మీదేవిగా కొలువుదీరిన వాసవి అమ్మవారు



అమరావతిలో లలితాత్రిపుర సుందరి అలంకారంలో బాల చాముండేశ్వరీ దేవి

శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ఆలయాలకు భక్తులు పోటెత్తుతున్నారు. జిల్లాలోని వివిధ దేవస్థానాలలో శనివారం ప్రత్యేక అలంకరణలో అమ్మవారు కొలువుదీరి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. కరుణించవమ్మా.. అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అమరావతిలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా శ్రీబాల చాముండికా సమేత అమరేశ్వరాలయంలో అమ్మవారిని లలితాత్రిపుర సుందరీదేవిగా అలంకరించారు. దసరా వేడుకలలో ఆరవరోజు అమ్మవారు భక్తుల ప్రత్యేక పూజలు అందుకున్నారు. అమ్మవారికి సహస్ర కుంకుమార్చన, దేవీఖడ్గమాల, లలిత సహస్ర నామార్చన, శ్రీచక్రార్చన తదితర పూజలు నిర్వహించారు. ఆలయంలోని జ్వాలాముఖి, మహిషాసుర మర్దిని అమ్మవార్లకు కూడా ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా బోయపాలెం పార్వతీదేవి ఆలయంలో కాత్యాయని అలంకరణలో అమ్మవారు కొలువు దీరారు. ఆలయ ధర్మకర్తలు, దాతలు ప్రత్యేక ప్రసాదాలను పంపిణీ చేశారు. మహిళలు సామూహిక పూజల్లో పాల్గొన్నారు.

- అమరావతి/ యడ్లపాడు

కార్యకర్తలకు డిజిటల్ బుక్‌తో న్యాయం

- అన్యాయం చేసిన అధికారి ఎక్కడున్నా పట్టుకొచ్చి కోర్టు ముందు నిలబెడతాం
- కార్యకర్తల అనుమతి లేకుండా పార్టీలో ఎవర్నీ చేర్చుకునే ప్రసక్తే లేదు
- వైఎస్సార్ సీపీ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి, మాజీ మంత్రి విడదల రజిని, మాజీ ఎమ్మెల్యే నంబూరు, సమన్వయకర్త డాక్టర్ గజ్జల
- జిల్లా పార్టీ కార్యాలయంలో డిజిటల్ బుక్ యాప్ ఆవిష్కరణ



జిల్లా పార్టీ కార్యాలయంలో డిజిటల్ బుక్ యాప్ ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

నరసరావుపేట: కూటమి ప్రభుత్వంలో అన్యాయానికి గురైన ప్రతి వైఎస్సార్ సీపీ కార్యకర్తకి భవిష్యత్‌లో న్యాయం చేసేందుకే పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ యాప్‌ను ప్రవేశపెట్టారని పార్టీ జిల్లా నేతలు పేర్కొన్నారు. శనివారం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన యాప్ ఆవిష్కరణలో జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి విడదల రజిని, పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు, సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త గజ్జల సుధీర్ భార్గవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో నేతలు మాట్లాడారు.

వేధింపుల నుంచి కార్యకర్తలకు అభయం

మాజీ మంత్రి రజిని మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించిందన్నారు. రోజుల తరబడి జైళ్లపాలు చేస్తున్నారన్నారు. వీటిని సాక్ష్యాలతో డిజిటల్ బుక్‌లో నమోదు చేసుకునే అవకాశం పార్టీ అధ్యక్షులు కల్పించారన్నారు. డిజిటల్ బుక్ కార్యకర్తలకి ఓ పెద్ద అభయంగా అభివర్ణించారు. ప్రతి నియోజకవర్గంలో ఈ బుక్ యాప్ ఆవిష్కరించటం జరుగుతుందన్నారు.

రాష్ట్రంలో రెడ్‌బుక్ పేరిట అరాచకం

మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు మాట్లాడుతూ రెడ్‌బుక్ పేరుతో దేశంలోని ఏ రాష్ట్రంలో లేని దౌర్భాగ్యం ఏపీలో కూటమి నాయకులు వల్ల వచ్చిందన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలను అక్రమ కేసులు, కక్షతో వేధించటమే పనిగా పెట్టుకున్నారన్నారు. ఇది ఏమాత్రం మంచి సంస్కృతి కాదని పేర్కొన్నారు. డిజిటల్ బుక్‌తో కార్యకర్తలు, సానుభూతిపరులకు ఒక భరోసా కలుగుతుందన్నారు.

కార్యకర్తల కష్టాలకు గుర్తింపు

సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి మాట్లాడుతూ డిజిటల్ బుక్ అంటే కార్యకర్తలు పడే కష్టాలకు ఒక గుర్తింపు కోసం మెమోరీ కార్డులాంటిదని అన్నారు. పార్టీ అధికారంలోకి రాగానే వారికి న్యాయం చేస్తామని తెలిపారు. ఇది రెడ్ బుక్ లాంటిది కాదని, డిజిటల్ లైబ్రరీలా పనిచేస్తుందన్నారు. ఆన్‌లైన్ ద్వారా కూడా ఇబ్బందులు నమోదు చేసుకోవచ్చన్నారు. ఇది ప్రతి కార్యకర్తకు జగనన్న ఇచ్చే నమ్మకం, రక్షణగా అభివర్ణించారు. కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ రాష్ట్ర కార్యదర్శి పడాల శివారెడ్డి, ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఇయం స్వామి, విద్యార్థి, యువత విభాగాల జిల్లా అధ్యక్షులు కందుల శ్రీకాంత్, గుజ్జర్లపూడి ఆకాష్‌కుమార్, ఎస్‌సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కందుల ఎజ్రా, జిల్లా కార్యదర్శి సుజాతాపాల్, అంగన్వాడీ విభాగ జిల్లా కార్యదర్శి హెల్దా ఫ్లోరెన్స్, సీనియర్ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, రొంపిచర్ల మండల కన్వీనర్ కురుగుంట్ల శ్రీనివాసరెడ్డి, సోషల్ యాక్టివిస్టు ఈదర గోపీచంద్, జిల్లాలోని పలు నియోజకవర్గాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అందరికీ అందుబాటులో యాప్

జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ ఈ యాప్‌లోని క్యూఆర్ కోడ్‌ను స్మార్టు ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకుని పేరు, వివరాలు నమోదు చేయాలన్నారు., జరిగిన అన్యాయానికి సంబంధించి ఫొటోలతో అప్‌లోడ్ చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచి జరిగిన అన్యాయం, గొడవలు, కొట్లాటలు, వేధింపులు మొత్తం వివరాలు నమోదు చేయాలని కోరారు. స్మార్టుఫోన్ లేని వారి కోసం ల్యాండ్ లైన్ నెంబర్ ఇచ్చారన్నారు. ఈ ల్యాండ్ లైన్ నెంబర్ ద్వారా ఫోన్ చేసి ఆపరేటర్‌కు జరిగిన అన్యాయాన్ని తెలియజేసి వివరాలు నమోదు చేయించాలని సూచించారు.

ప్రత్యేక పీజీఆర్ఎస్‌లో నాలుగు అర్జీలు స్వీకరణ



అర్జీదారుల సమస్యలు వింటున్న జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా

నరసరావుపేట: కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా అధ్యక్షతన శనివారం ఎస్‌సీ, ఎస్‌టీల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో నాలుగు అర్జీలు స్వీకరించారు. దీనిపై తక్షణమే స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖలకు ఆయా ఫిర్యాదులను అందజేసి పరిష్కరించవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వెనుకబడిన వర్గాలు వారి సమస్యలకోసం ప్రత్యేకంగా చొరవ తీసుకుని ప్రతి నెల నాలుగో శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అవసరమైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అధికారులు కూడా ఎప్పటి అర్జీలను అప్పుడే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌ఓ ఏకా మురళి, వివిధ శాఖలకు చెందిన జిల్లా ఉన్నత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విచారణకు హాజరైన పీఆర్కే సోదరులు



విచారణకు వస్తున్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

మాచర్ల : పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం, గుండ్లపాడు గ్రామానికి సంబంధించిన బోదిలవీడు సమీపంలో కొంతకాలం క్రితం జరిగిన జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావుల హత్య కేసులో విచారణ జరిపేందుకు మాచర్ల రూరల్ పోలీసులు శనివారం హాజరు కావాలని వైఎస్సార్‌సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన నాయకులు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలకు నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో వారు రూరల్ పోలీసు స్టేషన్‌కు విచారణ నిమిత్తం హాజరయ్యారు. టీడీపీ నేతల హత్య కేసులో అంతర్గత ఆధిపత్య పోరు నేపథ్యంలో ఈ రెండు హత్యలు జరిగినా వీరు నిందితులుగా ఉన్నారు. ఈ కేసులో వీరికి సుప్రీంకోర్టులో మధ్యంతర బెయిల్ వచ్చింది. శనివారం ఉదయం10.30 గంటల నుంచి రాత్రి వరకు పోలీసులు విచారిస్తున్నారు. గురజాల డీఎస్పీ జగదీష్, రూరల్ సీఐ ఎన్.షఫితోపాటు ఇతర అధికారులు సుదీర్ఘంగా లాయర్ల సమక్షంలో విచారించారు. పీఆర్కే, పీవీఆర్, రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి, రామలక్ష్మణరెడ్డి, న్యాయవాదులు బి.నాగిరెడ్డి, సీహెచ్ నాగిరెడ్డి, గుంజా ప్రసాద్, రామ్‌నాయక్‌తో కలిసి వారు విచారణకు హాజరయ్యారు. మధ్యాహ్నం భోజన విరామం ఇచ్చారు. ఆ తరువాత విచారణ ప్రారంభించి అనేక కోణాల్లో ఈ కేసుకు సంబంధించి గురజాల డీఎస్పీ జగదీష్ ఆధ్వర్యంలో సుదీర్ఘ విచారణ కొనసాగింది. ఆ సమయంలో మాచర్ల రూరల్ పోలీసు స్టేషన్ ముందు అర్బన్ సీఐ ప్రభాకర్, కారంపూడి సీఐ శ్రీనివాసరావులతోపాటు పలువురు పోలీసు అధికారులు వివిధ ప్రాంతాల్లో బందోబస్తు నిర్వహించారు. కార్యకర్తలు, ప్రజలు ఒకేచోట చేరకుండా వెళ్లిపోవాలని చెప్పారు. పూర్తిగా బస్టాండ్‌కు వెళ్లే రోడ్డు నుంచి పీఆర్కే ఇంటి వరకు బారికేడ్లు ఏర్పాటు చేసి పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

కూటమి ప్రభుత్వం వచ్చాకే అక్రమ కేసులు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక మాచర్ల నియోజకవర్గంలో గుండ్లపాడు జంట హత్య కేసు విషయంలో తనకు, తన సోదరుడికి ఎలాంటి సంబంధం లేకపోయినా అక్రమంగా కేసు పెట్టారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పది గంటల విచారణ అనంతరం ఆయన క్యాంపు కార్యాలయంలో శనివారం రాత్రి మీడియాతో మాట్లాడారు. కేసుకు సంబంధించి సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే మధ్యంతర బెయిల్ మంజూరు చేసి, పోలీసులకు విచారణకు అందుబాటులో ఉండాలని చెప్పిందన్నారు. ఈ నేపథ్యంలో తాను, తన సోదరుడు ఉదయం 10 నుంచి రాత్రి 9 గంటల వరకు మాచర్ల రూరల్ పోలీసు స్టేషన్ పోలీసుల విచారణకు సంబంధించి సహకరించామన్నారు. అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పామన్నారు. రానున్న రోజుల్లో కూడా పోలీసులు విచారణకు పిలిస్తే తాము సహకరిస్తామన్నారు. కేసుతో తమకు సంబంధం లేకపోయినప్పటికీ ఇబ్బందికి గురిచేస్తున్నారన్నారు. కోర్టు పరిధిలో ఉన్న కేసు కావడంతో దీనికి సంబంధించి మరిన్ని వివరాలు చెప్పలేదు.

ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ తగదు

- వెంటనే ఆ ప్రయత్నాలను కూటమి సర్కారు విరమించాలి
- కలెక్టర్‌కు వైఎస్సార్‌సీపీ జిల్లా లీగల్ సెల్ న్యాయవాదుల వినతి



కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న వైఎస్సార్ సీపీ లీగల్‌సెల్ నాయకులు, న్యాయవాదులు

నరసరావుపేట: గత ప్రభుత్వంలో నిర్మాణాలను ప్రారంభించిన, పూర్తి చేసిన మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయటాన్ని కూటమి ప్రభుత్వం వెంటనే విడనాడాలని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ న్యాయవాదులు కోరారు. ఈ మేరకు శనివారం లీగల్ సెల్ జిల్లా అధ్యక్షురాలు రోళ్ల మాధవి నేతృత్వంలో కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లాకు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా రోళ్ల మాధవి మీడియాతో మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం పది మెడికల్ కళాశాలలు, దానికి అనుబంధంగా ఉన్న ఆసుపత్రులను పీపీపీ పద్ధతిలో ప్రైవేటుపరం చేయటాన్ని వ్యతిరేకిస్తూ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశామన్నారు. ప్రైవేటీకరణ వలన పేద, మధ్యతరగతి వారికి వైద్యం, వైద్యవిద్య అందని ద్రాక్షగా మారుతుందని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నడూలేని విధంగా ఒకేసారి 17 మెడికల్ కళాశాలల నిర్మాణాలను ప్రారంభించిన ఘనత కేవలం నాటి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. వాటిలో పది కళాశాలలను ప్రైవేటుపరం చేసేందుకు కూటమి ప్రభుత్వం ఆదేశాలిచ్చిందన్నారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు.

రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా నిర్ణయం

వినుకొండ నియోజకవర్గ లీగల్‌సెల్ అధ్యక్షులు, న్యాయవాది ఎం.ఎస్.ప్రసాదు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ఎక్కడా లేని విధంగా ప్రైవేటుపరం చేయటాన్ని సామాజిక శాస్త్రవేత్తలుగా పిలవబడే న్యాయవాదులు వ్యతిరేకిస్తున్నారన్నారు. సంక్షేమ రాజ్యాంగాన్ని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రూపొందించారని, ఆ స్ఫూర్తికి విరుద్ధగా విద్య, వైద్యాన్ని ప్రైవేటుపరం చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. అధికారంలోకి రాగానే విద్య, వైద్యాన్ని పేదలకు అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు.

ప్రైవేటీకరణపై అంత మోజు ఎందుకు?

జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, న్యాయవాది చిట్టా విజయభాస్కరరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వెంటనే ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో ప్రజాఉద్యమం ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. ప్రైవేటుపై అంత మోజు ఉంటే ముఖ్యమంత్రి పదవిని కూడా ప్రైవేటుపరం చేయాలని సూచించారు. చిలకలూరిపేట, సత్తెనపల్లికి చెందిన న్యాయవాదులు దాసరి చిట్టిబాబు, అంకాళ్ల వెంకటేశ్వర్లు, నరసరావుపేట, చిలకలూరిపేట నియోజకవర్గ అధ్యక్షులు వై.సీతారామిరెడ్డి, ఆర్.శ్రీనివాసరావు, నరేంద్ర, జిల్లాలోని నరసరావుపేట, మాచర్ల, గురజాల, పెదకూరపాడు, చిలకలూరిపేట, వినుకొండ, సత్తెనపల్లి న్యాయవాదులు పాల్గొన్నారు.

కృష్ణానదిలో పెరిగిన వరద



రామాపురం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న కృష్ణానది

దాచేపల్లి: కృష్ణానదిలో వరద ఉధృతంగా ప్రవహిస్తోంది. నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ క్రస్ట్ గేట్ల నుంచి దిగువకు భారీగా నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో శనివారం నదిలో వరద ప్రవాహం క్రమంగా పెరిగింది. పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం రామాపురం మత్యకారుల కాలనీకి కూతవేటు దూరంలో నదిలో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. మత్స్యకారుల కాలనీకి కేవలం 10 అడుగుల దూరంలో వరద ప్రవహిస్తుండటం వలన వారు భయాందోళనలకు గురవుతున్నారు. ప్రాజెక్ట్ నుంచి నీటి విడుదల పెంచితే కాలనీలోకి వరద వచ్చే అవకాశం ఉంది. దాదాపు 50కిపైగా కుటుంబాలు ఇక్కడ నివాసం ఉంటున్నాయి. సామగ్రిని సర్దుకుని ఇళ్లు ఖాళీ చేసేందుకు ఇప్పటికే వారు సిద్ధంగా ఉన్నారు. అవసరమైతే పునరావాస కేంద్రానికి ముంపు ప్రాంతాల వారిని తరలించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నాన్నారు. నదికి సమీపంలో ఉన్న పంట పొలాల్లో ఇప్పటికే వరద నీరు ప్రవహిస్తోంది. రైతులకు నష్టం వాటిల్లింది.

ఇంట్లో అర కిలో బంగారం, వెండి చోరీ

మార్టూరు: మండలంలోని వలపర్ల గ్రామంలో శనివారం సాయంత్రం భారీ చోరీ వెలుగు చూసింది. బాధితుల వివరాల మేరకు.. వలపర్లకు చెందిన కారంపూడి కొండలు, నాగిని దంపతులు వృత్తి రీత్యా ప్రభుత్వ ఉపాధ్యాయులు. వీరు స్థానిక సినిమా హాల్ సెంటర్ సమీపంలో గ్రామానికి దూరంగా ఇటీవల కొత్తగా ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారు. దసరా సెలవులు ప్రారంభం కాగానే గత ఆదివారం ఇద్దరు కలిసి కర్ణాటక రాష్ట్రంలో ఉంటున్న తమ కుమార్తెను చూడటం కోసం వెళ్లారు. శనివారం ఇంటికి వచ్చిన కొండలు దంపతులు ఇంటి తలుపులకు వేసిన తాళం ధ్వంసం చేసి ఉండటాన్ని గమనించారు. లోపల వైపు తలుపులు బీరువాలు ధ్వంసం చేసి ఉండటానికి గమనించి పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న బాపట్ల డీఎస్పీ రామాంజనేయులు, సంతమాగులూరు సీఐ, బల్లి కురవ ఎస్సైలతో కలిసి ఘటనా స్థలిని పరిశీలించారు. అరకిలో బంగారం, వెండి వస్తువులు చోరీకి గురయినట్లు గుర్తించారు. ఆధారాలు కనిపించకుండా దొంగలు ఇంట్లో కారంపొడి చల్లినట్లు గుర్తించారు.

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య



సత్తెనపల్లి టౌన్ పోలీస్‌స్టేషన్ ఎదుట పానుగంటి చైతన్య తదితరులు

సత్తెనపల్లి: ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుంటామని వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య అన్నారు. వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 19న చలో ప్రభుత్వ మెడికల్ కళాశాల పేరుతో పిడుగురాళ్ల మండలం కామేపల్లిలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల భవనాన్ని సందర్శించేందుకు వైఎస్సార్ సీపీ విద్యార్థి, యువజన విభాగాల ఆధ్వర్యంలో గుంటూరు నుంచి పెద్ద ఎత్తున బయలుదేరి వెళుతుండగా సత్తెనపల్లిలో పోలీసులు అడ్డుకుని, విద్యార్థులతో వ్యవహరించిన తీరు చాలా దుర్మార్గమన్నారు. దీనిలో భాగంగా తమపై నమోదు చేసిన అక్రమ కేసులో విచారణ నిమిత్తం శనివారం సత్తెనపల్లి టౌన్ పీఎస్‌కు హాజరయ్యామన్నారు. పార్టీ గుంటూరు జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఆళ్ల ఉత్తేజ్‌రెడ్డి, గుంటూరు నగర అధ్యక్షుడు యేటి కోటేశ్వరరావు యాదవ్, యువజన విభాగం జోనల్ అధ్యక్షుడు కళ్ళం హరికృష్ణారెడ్డి, ఎస్సీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నవీన్, గుంటూరు జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు సీహెచ్ వినోద్, యువజన విభాగం గుంటూరు ఈస్ట్, వెస్ట్ నియోజకవర్గ అధ్యక్షులు షేక్ సుభాని, శశిధర్, విద్యార్థి విభాగం మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షుడు పి.సందీప్, విద్యార్థి విభాగం నాయకుడు రవీంద్ర ఉన్నారు.

మెగా డీఎస్సీ అభ్యంతరాలకు అక్టోబర్ 25 తుది గడువు

నరసరావుపేట ఈస్ట్: మెగా డీఎస్సీ–2025 తుది ఎంపిక జాబితాపై అభ్యర్థులకు ఎటువంటి అభ్యంతరాలు, ఫిర్యాదులు ఉన్నా అక్టోబరు 25వ తేదీ లోపు సంబంధిత జోనల్ అధికారులకు తెలియచేయాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళ శనివారం తెలిపారు. అనంతరం వచ్చిన ఫిర్యాదులు పరిగణలోకి తీసుకోబడవని స్పష్టం చేశారు. ఈమేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని వివరించారు. అభ్యర్థుల ఫిర్యాదులను పరిష్కరించేందుకు ప్రభుత్వం జిల్లాస్థాయి పోస్టుల ఎంపికకు సంబంధించి జోనల్ ఆర్‌జేడీ, సదరు జోన్‌లోని ఇద్దరు జిల్లా విద్యా శాఖాధికారులతో జోనల్ కమిటీ ఏర్పాటు చేసిందన్నారు. అలాగే జోన్, రాష్ట్రస్థాయి పోస్టులకు సంబంధించి ముగ్గురు రాష్ట్రస్థాయి అధికారులతో అభ్యంతర పరిష్కార కమిటీలు ఏర్పాటు చేసారని వివరించారు. ఆయా కమిటీలు అభ్యంతరాలను 15 రోజులలో పరిష్కరిస్తాయని తెలిపారు. అభ్యర్థులు ఆయా కమిటీల నిర్ణయంపై సంతృప్తి చెందనట్లయితే తుది అప్పీల్‌ను ఫైనల్ అప్పిలేట్ అథారిటీ వద్ద ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. ఫైనల్ అప్పిలేట్ అథారిటీ నిర్ణయం చివరి నిర్ణయంగా పరిగణించబడుతుందని స్పష్టం చేసారు. అభ్యర్థులు తమ ఫిర్యాదును ప్రింటెడ్ హార్డ్ కాపీని సంబంధిత కమిటీకి అందచేయాలనీ, అదే కాపీని ఈ–మెయిల్ ద్వారా కమిటీలకు పంపాలని వివరించారు. జోనల్ వారీగా mdscgrievances.z1@apschooledu.in మెయిల్‌కు పంపాలని తెలిపారు. జోనల్ వారీగా z1 , z2, z3, z4 నమోదు చేయాలన్నారు. అలాగే రాష్ట్ర స్థాయి కమిటీ mdsogrievances.state@apschooledu.in కు పంపాలన్నారు. తుది అప్పీల్‌కు mdscappellauthority@apschooledu.in కు ఫిర్యాదు చేయవచ్చన్నారు.

సాగర్ కాల్వలో ముగ్గురు విద్యార్థుల గల్లంతు

వారిలో ఒకరు మృతి, ఇద్దరిని కాపాడిన స్థానికులు



మృతి చెందిన విద్యార్థి సత్తార్

కారెంపూడి: సాగర్ కుడి కాల్వలో సరదాగా ఈత కొడదామని యత్నించిన ముగ్గురు విద్యార్థుల్లో ఒకరు మునిగి మృతి చెందిన ఘటన స్థానిక వినుకొండ రోడ్డు బ్రిడ్జి సమీపంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్ఐ వాసు తెలిపిన వివరాల ప్రకారం.. నర్సరావుపేటకు చెందిన సయ్యద్ సత్తార్, ఖాదర్ వలి, నాగుల్ మీరాలు పదవ తరగతి చదువుతున్నారు. దసరా సెలవలు కావడంతో సయ్యద్ సత్తార్ ఇద్దరు మిత్రులతో కలసి కారెంపూడిలో ఉంటున్న పెద్దమ్మ జహీరా ఇంటికి వచ్చారు. బట్టలు ఉతికేందుకు వెళ్తున్న పెద్దమ్మ జహీరాతో పాటు వారు కూడా సాగర్ కాల్వ వద్దకు వచ్చారు. ఈత కొడదామని సరదా పడి ముగ్గురు కాల్వలో దిగారు. ప్రవాహ వేగానికి ముగ్గురు మునిగి కొట్టుకుపోతుండగా జహీరా పెద్ద పెట్టున ఏడుస్తూ కేకలు వేయడంతో ఆ సమీపంలో ఉన్న స్థానికులు గమనించి ఇద్దర్ని కాపాడి ఒడ్డుకు చేర్చారు. సయ్యద్ సత్తార్‌ను ఒడ్డుకు చేర్చేసరికే సత్తార్ (15) ప్రాణాలు విడిచాడు, ఒక్కగానొక్క కుమారుడు మృతితో తల్లిదండ్రులు బంధువులు తల్లడిల్లిపోతున్నారు. నర్సరావుపేటకు చెందిన సయ్యద్ రహీమ్ వ్యవసాయదారుడు, ఆయనకు కుమారుడు కుమార్తె ఉన్నారు. కుమారుడు సత్తార్ కారెంపూడిలో ఉన్న తన అక్క దగ్గరకు సెలవుల్లో సరదాగా గడిపేందుకు వచ్చి ఇలా తనువు చాలించడంతో అందరు శోకసంద్రంలో మునిగిపోయారు. గురజాలలో పోస్టుమార్టం అనంతరం సయ్యద్ సత్తార్ మృతదేహాన్ని ఎస్ఐ వాసు బంధువులకు అప్పగించారు.

డ్వాక్రా రుణాలపై నివేదిక ఇవ్వండి

నరసరావుపేట: జిల్లాలో అందిస్తున్న డ్వాక్రా రుణాలు, చేపడుతున్న జీవనోపాధి కార్యక్రమాలపై నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో గ్రామీణ పేదరిక నిర్మూలన ప్రణాళికపై సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. డ్వాక్రా సంఘాలు కోరిన రుణాలు, బ్యాంకుల వారీగా మంజూరైన రుణాలు, పెండింగ్‌లో ఉన్న రుణాలు, రుణాల మంజూరుకు ఎదురవుతున్న సమస్యలపై సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు. డ్వాక్రా మహిళలకు పరిశ్రమలు స్థాపించడం, నిర్వహించడంపై అవగాహన కల్పించేందుకు విజయవంతమైన సంస్థల సందర్శన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

తగ్గిన ధరల ప్రకారం మందులు విక్రయించాలి

- లేనిపక్షంలో తగిన చర్యలు
- హెచ్చరించిన జిల్లా డ్రగ్స్ కంట్రోలర్, డీఎంహెచ్ఓ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్ఓ, జిల్లా డ్రగ్స్ కంట్రోలర్, డాక్టర్లు, అసోసియేషన్ నాయకులు

నరసరావుపేట: ఇటీవల తగ్గించిన జీఎస్టీ ఫలితాలు సామాన్య వినియోగదారులకు అందేవిధంగా తగ్గిన రేట్ల ప్రకారం మందుల అమ్మకాలు జరపాలని, అలా తగ్గించకుండా విక్రయిస్తే చట్టబద్ధంగా తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా డ్రగ్ కంట్రోల్ ఆఫీసర్ డి.సునీత హెచ్చరించారు. ఎవరైనా వినియోగదారులు తెలిసీ తెలియక ఏదైనా అడిగితే ఓపిగ్గా సమాధానం చెప్పివారికి తగ్గిన రేట్ల గురించి వివరంగా చెప్పాలని అన్నారు. శనివారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలంలో ఔషధ తనిఖీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖల సమన్వయంతో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ గురించి మందుల వర్తకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనికి హాజరైన జిల్లాలోని నరసరావుపేట, సత్తెనపల్లి, చిలకలూరిపేట, వినుకొండ, పిడుగురాళ్ల పట్టణాల మెడికల్ వ్యాపారులను ఉద్దేశించి అధికారులు మాట్లాడారు. వాల్‌పోస్టర్లు ఆవిష్కరించి ప్రతి మెడికల్ షాప్‌లో వినియోగదారునికి స్పష్టంగా కనపడే విధంగా అతికించాలని ఆదేశించారు. డీఎంహెచ్ఓ డాక్టర్ రవి మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని, ఆ విధంగా మెడికల్ షాప్ యజమానులు సహకరించాలని కోరారు. జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు ఎంవీ వేణుమాధవరావు, పల్నాడు జిల్లా కార్యదర్శి ఆర్.మల్లికార్జునరావు, కోశాధికారి ఎ.కోటేశ్వరరావు, జిల్లాలోని అన్ని పట్టణాల మందుల షాపుల యజమానులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) | సిండికేట్ Syndicate

ప్రాంతీయ కార్యాలయం : గుంటూరు
రికవరీ సెక్షన్, జె.కె.సి. కాలేజ్ రోడ్డు, 5వ లైను, విజయపురి, గుంటూరు-6. ఫోన్: 9492758257, 8019308696

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన. [illegible] తేది 18.10.2025 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని [illegible]

ఇ-వేలం తేది: 18.10.2025, ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 12.00 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 18.10.2025, ఉ॥ 11.00 గం.ల లోపుగా చెల్లించి జమచేయాలి.

కెనరా బ్యాంక్, గోరిజవోలు బ్రాంచ్ (13280). ఫోన్: 9440127452, 9632614363

1. రుణగ్రహీత(లు): M/s. [illegible] & [illegible] ట్రేడర్స్, ప్రొప్రయిటర్: శ్రీ [illegible]. తేది 31-08-2025 నాటికి బకాయి: రూ.28,80,707.96/- + తదుపరి వడ్డీ, [illegible] బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబరెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు: [illegible] గ్రామం, డి.నం: 310/1A1 మరియు 32/1, డి.నం: 310/1A1 లోని [illegible] ప్లాట్ నెం.36/A లోని 160.89 చ॥గ॥ లేదా 134.50 చ॥మీ॥ ఖాళీ స్థలము. హద్దులు: తూర్పు: 26 అ॥ వెడల్పు రోడ్డు 41', దక్షిణం: ప్లాట్ నెం. 35 స్థలము 32'-6", పడమర: ప్లాట్ నెం. 30 స్థలము 32', ఉత్తరం: ప్లాట్ నెం. 37 స్థలము 48'.

రిజర్వు ధర రూ. 14,48,000/- | ధరావత్తు సొమ్ము రూ. 1,44,000/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్ మేనేజర్ గారిని లేదా కెనరా బ్యాంక్, గుంటూరు ప్రాంతీయ కార్యాలయం, అధీకృత అధికారి గారిని బ్యాంకు పనివేళలలో సంప్రదించగలరు.
ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (baanknet), వెబ్‌పోర్టల్ http://baanknet.com హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 26-09-2025, ప్రదేశం: గుంటూరు | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ...విశ్వాసానికి మరోపేరు

అసెట్ రికవరీ మోనిటరింగ్ బ్రాంచ్ : విశాఖపట్నం
డి.నెం.9-13-45/2/9/1, 5వ అంతస్తు, ఎమిరేట్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్, విశాఖపట్నం-530003.
మొబైల్ : 98312 00669, 9640933383

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంచనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు/సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు), హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

ఇ-వేలం తేది, సమయం : 17-10-2025
ఉ॥ గం॥ 11.00 నుండి సా॥ గం॥ 4.00 వరకు

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 17.10.2025, మధ్యాహ్నం గం॥ 03.00ల లోపు
బిడ్ పెంపుదల మొత్తం : రూ.25,000/-

1) ఋణగ్రహీత పేరు / బ్యాంకుకు మొత్తం బకాయిలు : మెస్సర్స్ శ్రీ ఉదయ్ కాటన్ సిండికేట్ ప్రొప్రయిటర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్నవారు [illegible], (ఖాతా నెం.0195008700011181, 019500L00000473)
ప్లాటు నెం.2, 3వ అంతస్తు, శ్రీ సాయి టవర్స్, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ & శ్రీ సిహెచ్.లోక బ్రహ్మయ్య, శ్రీ సిహెచ్ అరుణకుమారి, తిమ్మాపురం, చిలకలూరిపేట (మండలం), గుంటూరు జిల్లా–522000.
బ్రాంచ్ ఆఫీస్ : స్టేషన్ రోడ్ (019500) | డిమాండ్ నోటీసు తేది : 08-04-2021
బకాయి మొత్తం : తేది.31-03-2025 నాటికి బకాయి రూ.4,32,87,405.20 పై.+ తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మరియు కాస్ట్సుతో సహా.
స్వాధీనతా తేది : 08.07.2021 | ఉద్దేశించిన అమ్మకం నోటీసు తేది : 21-08-2025
స్వాధీనతా స్వభావం : లాంఛనాత్మక స్వాధీనత
తనఖా చేసిన సెక్యూరిటీ / ఆస్తి వివరాలు / యజమాను(లు) పేరు (తనఖా చేసిన ఆస్తి(లు))
ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, యడ్లపాడు (మండలం), తిమ్మాపురం గ్రామం, డి.నెం.176/ఏ లో గల భూమి మరియు/లేదా భవనం శ్రీ సి లోక బ్రహ్మయ్య గారి పేరున కలదు.
మొత్తం ఏరియా : ఎ.1.74 సెంట్లు
డాక్యుమెంట్ నెం.4/2009 ప్రకారం శ్రీ సి లోక బ్రహ్మయ్య గారి పేరున గల ఆస్తి
0.58 సెంట్లు హద్దులు : తూర్పు: బొద్దులూరి లక్ష్మీనారాయణ భూమి, దక్షిణం: సర్కార్ డొంక, పడమర : బొద్దులూరి వెంకాయ్యమ్మ భూమి, ఉత్తరం: పావులూరి నరసయ్య భూమి.
డాక్యుమెంట్ నెం.2732/2010 ప్రకారం శ్రీ సి లోక బ్రహ్మయ్య గారి పేరున గల ఆస్తి
0.58 సెంట్లు హద్దులు : తూర్పు: బొద్దులూరి లక్ష్మీనారాయణ భూమి, దక్షిణం: సర్కార్ డొంక, పడమర : బొద్దులూరి వెంకాయ్యమ్మ భూమి, ఉత్తరం: పావులూరి నరసయ్య భూమి.
డాక్యుమెంట్ నెం.7381/2012 ప్రకారం శ్రీ సి లోక బ్రహ్మయ్య గారి పేరున గల ఆస్తి
0.58 సెంట్లు హద్దులు : తూర్పు : బొద్దులూరి లక్ష్మీనారాయణ, దక్షిణం : సర్కార్ డొంక, పడమర : బొద్దులూరి వెంకాయ్యమ్మ భూమి, ఉత్తరం : పావులూరి నరసయ్య భూమి..

రిజర్వు ధర: రూ.66,55,000/- | ధరావత్తు : రూ.6,65,500/-

సెక్యూర్డ్ రుణదాతలకు తెలిసిన మేరకు గల ఋణ వివరాలు : బ్యాంక్ రికార్డుల ప్రకారం ఋణభారములు లేవు.

ఇ-వేలం నియమ నిబంధనలు : 1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2) ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి.
3) అధీకృత అధికారి గారి వద్దగల షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారు సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4) అమ్మకం ఇ-వేలం పోర్టల్ https:// BAANKNET.COM ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.17-10-2025, ఉదయం గం.11-00 ల నుండి సాయంత్రం గం.4-00 ల వరకు నిర్వహించెదరు.
5) అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి https:// BAANKNET.COM & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

సర్ఫేసి చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

తేది : 25-09-2025, ప్రదేశం: విశాఖపట్నం | సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా यूनियन बैंक | Union Bank

అస్సెట్ రికవరీ బ్రాంచ్ (79170), విజయవాడ. చిరునామా : 4వ ఫ్లోర్, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)ల నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు [illegible] "ఎక్కడ ఎలా ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నదో అలాగే" పద్ధతిలో తేది:15-10-2025న అమ్మకం చేయుటకు నిర్ణయించడమైనది.

ఇ-వేలం తేది&సమయం: 15-10-2025, మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల వరకు
ధరావత్తు సమర్పించుటకు ఆఖరు తేది: ఇ-వేలం ప్రారంభానికి ముందు వరకు

ఋణగ్రహీతలు / హామీదారులు / సహ ఋణగ్రహీతలు, బకాయి మరియు రిజర్వుధర, ధరావత్తు వివరములు దిగువ తెలుపబడినవి.

1 ఋణగ్రహీత కో-ఆప్లికెంట్ మరియు హామీదారు: మెస్సర్స్ రాజ్యలక్ష్మి కాటన్ ట్రేడర్స్, ప్రొప్రయిటర్ : శ్రీమతి ఉప్పు రాజ్యలక్ష్మి, ఫ్లాట్ నెం.14, రామమూర్తి అపార్ట్‌మెంట్స్, 7వ లైన్, బృందావన్ గార్డెన్స్, గుంటూరు – 522006. [illegible]
బకాయి మొత్తం: తేది.30.06.2025 నాటికి రూ.3,94,42,820.46 పై + తదుపరి వడ్డీ, కాస్ట్ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
స్థిరాస్తి వివరములు: ఆస్తి–2: [illegible]
రిజర్వు ధర: రూ.92,61,000/-, ధరావత్తు: రూ.9,26,100/-, బిడ్ పెంపుదల : రూ.92,610/-

2 [illegible]
బకాయి మొత్తం: తేది.30.06.2025 నాటికి రూ.3,05,73,780.33 పై + [illegible]
రిజర్వు ధర: రూ.26,73,000/-, ధరావత్తు: రూ.2,67,300/-, బిడ్ పెంపుదల : రూ.30,000/-
[illegible]
రిజర్వు ధర: రూ.26,73,000/-, ధరావత్తు: రూ.2,67,300/-, బిడ్ పెంపుదల : రూ.30,000/-
[illegible]
రిజర్వు ధర: రూ.36,05,000/-, ధరావత్తు: రూ.3,60,500/-, బిడ్ పెంపుదల : రూ.40,000/-

3 [illegible]
బకాయి మొత్తం: తేది.31.07.2025 నాటికి రూ.87,55,286.05 పై + [illegible]
Coordinates: Latitude: 16.239525, Longitude: 80.583522
రిజర్వు ధర: రూ.1,04,48,000/-, ధరావత్తు: రూ.10,44,800/-, బిడ్ పెంపుదల : రూ.1,04,480/-

4 [illegible]
బకాయి మొత్తం: తేది.31.08.2025 నాటికి రూ.88,36,663.27 పై + [illegible]
Google Coordinates: 16.257299,80.369613
రిజర్వు ధర: రూ.10,54,000/-, ధరావత్తు: రూ.1,05,400/-, బిడ్ పెంపుదల : రూ.10,540/-

5 [illegible]
బకాయి మొత్తం: తేది.30.06.2023 నాటికి రూ.23,77,89,901/- + [illegible]
రిజర్వు ధర: రూ.29,91,000/-, ధరావత్తు: రూ.2,99,100/-, బిడ్ పెంపుదల : రూ.30,000/-
[illegible]
రిజర్వు ధర: రూ.19,04,000/-, ధరావత్తు: రూ.1,90,500/-, బిడ్ పెంపుదల : రూ.20,000/-

6 [illegible]
బకాయి మొత్తం: తేది.30-06-2025 నాటికి రూ.23,51,75,859.38 పై + [illegible]
తేది.30.06.2025 నాటికి [illegible] రూ.8,47,61,245.81 పై + [illegible]
రిజర్వు ధర: రూ.91,45,000/-, ధరావత్తు: రూ.9,14,500/-, బిడ్ పెంపుదల : రూ.92,000/-

ఆస్తి నెం.2 : షెడ్యూలు –ఎ: గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, పిడుగురాళ్ల [illegible]
రిజర్వు ధర: రూ.20,73,000/-, ధరావత్తు: రూ.2,07,300/-, బిడ్ పెంపుదల : రూ.21,000/-
ఆస్తి నెం.3 : [illegible]
రిజర్వు ధర: రూ.20,78,000/-, ధరావత్తు: రూ.2,07,800/-, బిడ్ పెంపుదల : రూ.21,000/-
ఆస్తి నెం.4 : [illegible]
రిజర్వు ధర: రూ.20,37,000/-, ధరావత్తు: రూ.2,03,700/-, బిడ్ పెంపుదల : రూ.21,000/-
ఆస్తి నెం.5 : [illegible]
రిజర్వు ధర: రూ.20,74,000/-, ధరావత్తు: రూ.2,07,400/-, బిడ్ పెంపుదల : రూ.21,000/-
ఆస్తి నెం.6 : [illegible]
రిజర్వు ధర: రూ.15,35,000/-, ధరావత్తు: రూ.1,53,500/-, బిడ్ పెంపుదల : రూ.16,000/-
ఆస్తి నెం.7 : [illegible]
రిజర్వు ధర: రూ.15,37,000/-, ధరావత్తు: రూ.1,53,700/-, బిడ్ పెంపుదల : రూ.16,000/-
ఆస్తి నెం.8 : [illegible]
రిజర్వు ధర: రూ.15,35,000/-, ధరావత్తు: రూ.1,53,500/-, బిడ్ పెంపుదల : రూ.16,000/-
ఆస్తి నెం.9 : [illegible]
రిజర్వు ధర: రూ.15,37,000/-, ధరావత్తు: రూ.1,53,700/-, బిడ్ పెంపుదల : రూ.16,000/-
ఆస్తి నెం.10 : [illegible]
రిజర్వు ధర: రూ.21,18,000/-, ధరావత్తు: రూ.2,11,800/-, బిడ్ పెంపుదల : రూ.22,000/-
ఆస్తి నెం.11 : [illegible]
రిజర్వు ధర: రూ.15,78,000/-, ధరావత్తు: రూ.1,57,800/-, బిడ్ పెంపుదల : రూ.16,000/-
ఆస్తి నెం.12 : [illegible]
రిజర్వు ధర: రూ.74,40,000/-, ధరావత్తు: రూ.7,44,000/-, బిడ్ పెంపుదల : రూ.75,000/-
ఆస్తి నెం.13 : [illegible]
రిజర్వు ధర: రూ.1,24,80,000/-, ధరావత్తు: రూ.12,48,000/-, బిడ్ పెంపుదల : రూ.1,50,000/-

7 [illegible]
బకాయి మొత్తం: తేది.31.08.2025 నాటికి రూ.3,17,69,032.49/- + తదుపరి వడ్డీ, కాస్ట్ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
స్థిరాస్తి వివరములు: గుంటూరు, మంగళగిరి మండలం, [illegible] డి.నెం. 514/1, డోర్ నెం. 4-236, ప్లాట్ నెం.21 వద్ద 291.80 చ॥గ॥ల విస్తీర్ణం గల [illegible] Latitude: 16.443490, 80.565330 ([illegible] సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.8967/2015, తేది.22.08.2015 ప్రకారం).
రిజర్వు ధర: రూ.58,00,000/-, ధరావత్తు: రూ.5,80,000/-, బిడ్ పెంపుదల : రూ.58,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ www.unionbankofindia.co.in నందు చూడగలరు. [illegible] Mail ID : arb.vijayawada@unionbankofindia.bank లో సంప్రదించవచ్చును.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)/రూల్ 9(1)ల ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం ఈ నోటీసు [illegible]

తేది : 25-09-2025
ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచ్, విజయవాడ